


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

శనివారం, 20 జూలై 2024




## క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించిన పంతం నానాజీ

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్, జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పంతం నానాజీ ప్రారంభించారు. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన నాలుగవ విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞ కార్యక్రమాన్ని క్రియా వాలంటీర్లతో కలిసి గోడారి గుంటలోని వారి కార్యాలయం నందు కాకినాడ రూరల్ నియోజకవర్గ శాసనసభ్యులు పంతం నానాజీ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈసారి కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని అగ్ర స్థానంలో నిలపాలని క్రియా వాలంటీర్లకు సూచించారు, సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాల గురించి వివరించారు నియోజకవర్గంలోని ప్రతి జనసైనికుడు, వీర మహిళ సభ్యత్వ నమోదు చేసుకుని భీమా సదుపాయం పొందాలని చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఏవైనా ఇబ్బందులు ఉంటే హెల్ప్ లైన్ లేదా కాకినాడ రూరల్ శాసనసభ్యుల కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చేస్తున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అవ్వాలని నియోజకవర్గ ప్రజలకు పంతం నానాజీ కోరారు.



## ముంపు ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే బత్తుల మరియు కలెక్టర్ ప్రశాంతి





శతఘ్ని న్యూస్: రాజానగరం, సీతానగరం మండలం బొబ్బిల్లంక – ములకల్లంక మధ్య గోదావరిపై తాత్కాలిక వంతెన వరద ఉధృతికి కొట్టుకుపోవడం వలన ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఇరు గ్రామాల ప్రజలు రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకురావడం జరిగింది. శుక్రవారం గ్రామంలో పర్యటించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించడానికి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మరియు సంబంధిత అధికారులతో కలిసి ములకల్లంక గ్రామానికి నాటు పడవపై గోదావరి దాటి గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటువంటి సమయాల్లో డయేరియా వంటి రోగాలు ప్రభలకుండా ముందస్తు చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీతానగరం మండలం శ్రీరంగపట్నం గ్రామంలో బురద కాలువలో భారీగా వర్షపు నీరు చేరడం వలన చుట్టుపక్కల ఇళ్ళు, పంట పొలాల్లో నీరు చేరి నష్టం వాటిల్లుతుందని గ్రామ ప్రజలు రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దృష్టికి తీసుకురావడం జరిగింది. నేడు గ్రామంలో పర్యటించి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి. ఈ సందర్భంగా బలరామకృష్ణ మాట్లాడుతూ, "గత రెండు రోజులుగా వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాల వివరాలను సేకరిస్తున్నామన్నారు. అదేవిధంగా వివిధ శాఖల అధికారులను అప్రమత్తంగా ఉండాలని, ఆదేశాలు జారీ చేశారు. శ్రీరంగపట్నంలో వరదల ప్రభావానికి శిథిలమైన గృహాలను పరిశీలించమన్నారు. జల వనరుల శాఖ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు ఎల్లప్పుడు గ్రామాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ములకల్లంక, బొబ్బిల్లంక గ్రామాల మధ్య ఏళ్ల తరబడి సమస్యగా ఉండిపోయిన బ్రిడ్జ్ నిర్మాణ పనులనుపై ఇప్పటికే ఉన్నతాధికారులతో చర్చించామన్నారు. అదేవిధంగా నియోజకవర్గ ప్రజలు, అప్రమత్తంగా ఉంటూ లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారికి సహాయ సహకారాలు అందించాలన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రతి మండలంలో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు." ఈ కార్యక్రమంలో రాజమండ్రి సబ్ కలెక్టర్ చైత్ర వర్షిణ, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి గారు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు మరియు ఎన్.డి.ఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నీటి మునిగిన పంట నారు మరియు పంట కాలువల పనితీరు సమీక్ష



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇన్చార్జి పొత్తూరి రామరాజు సరిపల్లి దగ్గర నీటి మునిగిన పంట నారు మరియు పంట కాలువలు పనితీరును సమీక్ష చేస్తుండగా ప్రధాన సమస్య డ్రైనేజిల కనెక్టివిటీ కరెక్ట్ గా లేదని, రైల్వే ట్రాక్ నిర్మాణంలో పాలకొల్లు హైవే దగ్గర డ్రయిన్ అండర్ పాస్ మరియు ఐదుతూములు దగ్గర శాశ్వత పరిష్కారం చూపాలని, అది సరి చేసుకుంటే వచ్చే సీజన్స్ నాటికి ఎటువంటి సమస్య ఉండదని అధికారులు మరియు సరిపల్లి గ్రామ ప్రజలు చెప్పారు. గత ప్రభుత్వంలో పేరు గొప్ప ఊర దిబ్బ అన్నట్టు వచ్చి ఫొటోస్ దిగి అధికారులు కి ఏ మాత్రం నిర్దేశాలు చూపకుండా కాంట్రాక్టర్లకి వత్తసు పలికి ఇలా ఇబ్బందులకు గురి అయ్యేలా ముందు చూపులేని పనులు వల్ల 6 గ్రామాలు ఇబ్బంది పడుతున్నాయని గ్రామస్తులు వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ దీనిని పరిష్కారం అయ్యేలా చేస్తాను అని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, కార్యకర్తలు జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు గ్రామాలను సందర్శించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



శతఘ్ని న్యూస్: నరసాపురం నియోజకవర్గం వేములదీవి వెస్ట్ లో సర్దుకొడప, వడ్డే వారి మెరక, కాపులకొడప, చిన్నమైనవానిలంక ముంపు గ్రామాలను నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ మరియు టిడిపి ఇంచార్జి పొత్తూరి రామరాజు సందర్శించారు. అనంతరం వేములదీవి పడమర చిన్నమైనవానిలంకలో దుర్గాదేవి గుడి వద్ద బోజనం చేసి చిన్నమైనవానిలంక వంతెన ని పరీక్షించి తక్షణం దాని శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రణాళిక రూపొందించాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి నాయకులు, కార్యకర్తలు జనసైనికులు, వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 20 జూలై 2024







## కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



శతఘ్ని న్యూస్: పెందుర్తి, పెదగంట్యాడ మండలం జీవీఎంసీ 77 వ వార్డు చిన్నపాలెం గ్రామంలో ఎన్.టి.పి.సి.సి.ఆర్.సి ఫండ్స్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాలొని ఎన్టీపీసీ లాంటి సంస్థలు చుట్టుపక్క గ్రామాల అభివృద్ధి కార్యక్రమంలో భాగం పంచుకున్నందుకు ఎన్టీపీసీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేసిన ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గ శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు. ఈ కార్యక్రమంలో ఎన్టిపిసి సంస్థ యొక్క జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ నేహా స్థానిక కార్పొరేటర్ శ్రీమతి బొట్ట సూర్య కుమారి, స్థానిక జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు కాకి అప్పల రెడ్డి, ఎన్టిపిసి యాజమాన్యం మరియు పెందుర్తి నియోజకవర్గ ఉమ్మడి ఎన్.డి.ఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జూలై 18 నుండి 28వ తేదీ వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు




శతఘ్ని న్యూస్: కురుపాం, జనసేన పార్టీ నియోజకవర్గ ఐటీ కో-ఆర్డినేటర్ ఎల్ రంజిత్ కుమార్ శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ కేంద్ర ఆదేశాల మేరకు 4వ విడత క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈనెల 18 నుండి 28వ తేదీ వరకు ఒక పండగలా జరుగుతుందని అన్నారు. క్రియాశీలక సభ్యత్వం కావాలనుకునే వారు, క్రియాశీల సభ్యత్వం రెన్యువల్ కొరకు రూ.500 చెల్లించాలని అన్నారు. జనసేన నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు, వారి కుటుంబాలకు అండగా ఉండేందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవలసిందిగా కోరుతున్నామన్నారు. నేడు మనం కట్టే 500 రూపాయలు రేపు మన కుటుంబానికి 5 లక్షల రూపాయల భద్రతను & భరోసాను కల్పిస్తుందని ఇది దేశంలో ఏ పార్టీ చేయని విధంగా ప్రపంచంలో ఏ దేశంలో కూడా లేని విధంగా తమ కార్యకర్తలకు, వారి కుటుంబాలకు భరోసానిస్తూ ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. క్రియాశీలక సభ్యులకు ప్రమాదవశాత్తు ఏదైనా జరగరానిది జరిగితే వారికి భరోసాను కల్పిస్తూ ఆసరాగా ఉండేందుకు ఏదైనా పార్టీ ఉందంటే అది జనసేన పార్టీయేనని అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పపార్టీ తరపున పోటీ చేసేందుకు అర్హతగా తప్పనిసరి క్రియాశీలక సభ్యులుగా ఉండాలని, ఆ క్రియాశీలక సభ్యుడు ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధి విధానాలని చెప్పగలుగుతాడాని అన్నారు. ఇప్పటి వరకు 5 లక్షల సభ్యత్వాలు ఉండగా దాన్ని 10 నుండి 15 లక్షల సభ్యత్వాలు అయ్యేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## క్రియాశీలక సభ్యత్వం గురించి ప్రజలలోకి తీసుకెళ్తున్న దేవా గౌడ్



శతఘ్ని న్యూస్: తెలంగాణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పాల్వంచ ఆటో స్టాండ్ వద్ద పాల్వంచ జనసేన నాయకులు దేవా గౌడ్ ఆటో డ్రైవర్లకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రియాశీలక సభ్యత్వం గురించి వివరించడం జరిగింది. కళ్యాణ్ గారు మీ కుటుంబానికి భరోసా ఇస్తున్నారు. జనసేన కార్యకర్త దేవా గౌడ్ ప్రజలలోకి వెళ్ళేవిధంగ 5,00,000 భీమా గురించి వివరించడం జరిగింది.

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ



శతఘ్ని న్యూస్: డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం పట్టణం 9వ వార్డు ఝాన్సీ లక్ష్మీబాయి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందచేసారు. ఎమ్ ఎస్ ఎన్ మూర్తి మాస్టారు పి.ఎస్.సి చైర్ పర్సన్ ఎన్ రమేష్, 9వార్డ్ జనసేన కౌన్సిలర్ గొలకోటి విజయలక్ష్మివాసులు పాల్గొన్నారు.

## గుత్తిలో ప్రారంభించిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు మహాయజ్ఞం

శతఘ్ని న్యూస్: గుత్తి పట్టణం, స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయభాద్యులు వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ అధ్యక్షతన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమం జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వాసగిరి మణికంఠ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, ఆయన ఆశయ సాధనలో భాగంగా పార్టీలోని ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా ఉండాలని ఉద్దేశంతో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని, కార్యకర్తలను కన్నబిడ్డల్లాగా చూసుకునే పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు ప్రమాదాలు సంభవించినప్పుడు అండగా ఉండేందుకు ప్రమాద బీమా 5 లక్షలు, ఆరోగ్య భీమా యాభై వేలు ఇచ్చే విధంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని ముఖ్యంగా గత వైసిపి పాలనలో భ్రష్టు పట్టిన వ్యవస్థలను గాడిలో పెడుతూ, రాష్ట్ర పునర్నిర్మాణం కోసం నిత్యం శ్రమిస్తున్న జనసేన పార్టీలో అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ అవకాశాన్ని జనసేన కార్యకర్తలు, నాయకులు, వీర మహిళలు, మెగా అభిమానులు తప్పక వినియోగించుకోవాలని ఆయన కోరారు. అనంతరం గుత్తి పట్టణం పురవీధుల్లో జనసేన శ్రేణులు తిరుగుతూ వ్యాపారుల దగ్గర, జనసేన పార్టీ సానుభూతిపరులు దగ్గర పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదులు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోయగడ్డ బ్రహ్మయ్య, జనరల్ సెక్రెటరీ వెంకటపతి నాయుడు, జనరల్ సెక్రెటరీ గోరంట్ల నాగయ్య చిరంజీవి ఫ్యాన్స్ సీనియర్ అభిమాని నాగప్ప మండల ప్రధాన కార్యదర్శి రామచంద్ర, ఖాదర్ మండల జనరల్ సెక్రెటరీ మిద్దె ఓబులేష్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యులు పవర్ శేఖర్, సుబ్బయ్య, నాగరాజు, లారెన్స్, కృష్ణ, ప్రకాష్, కృష్ణమూర్తి, హరికృష్ణ, ఖాజావలి షేక్షావలి, ఊబిచెర్ల హుసేన్, మురళి నాయక్, చెర్లోపల్లి హరికృష్ణ మరియు తదితరులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేన పార్టీ సిద్ధాంతాలను పవన్ కళ్యాణ్ ఆశయాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్దాం



శతఘ్ని న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ఆదేశాల మేరకు హిందూపురం ఇన్చార్జ్ ఆకుల ఉమేష్, పెనుగొండ నియోజకవర్గ నాయకుడు కుమార్ పిలుపుమేరకు జనసేన పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా పది రోజులు క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు మరింత చురుగ్గా పనిచేసే కార్యక్రమాన్ని శుక్రవారం క్రియాశీలక వాలంటీర్ సభ్యులతో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి మోద శివ, పరిగి మండల జనసేన నాయకులు హనుమంతు, విష్ణు, నరేష్, నాగేష్, విజయ్, శంకర్, గిరి మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV




శనివారం, 20 జూలై 2024

## తుడా ఛైర్మన్ గా శ్రీమతి చైతన్య..!



శతఘ్ని న్యూస్: తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ– తుడా ఛైర్మన్ గా జనసేన పార్టీ నాయకురాలు శ్రీమతి చైతన్య పేరు దాదాపు ఖరారైంది. జనసేన పార్టీ చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్‌గా, పార్టీ బలోపేతంతో పాటు కూటమి అభ్యర్థుల గెలుపునకు విశేషంగా కృషి చేసినందుకు గానూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశీర్వాదంతో శ్రీమతి చైతన్య పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి తుడా ఛైర్మన్ పదవి కోసం పలువురు టీడీపీ నాయకులు పోటీలో ఉన్నారు. కానీ చిత్తూరు జిల్లాలోని సామాజిక సమీకరణాలను దృష్టిలో పెట్టుకుని స్వయానా ఆదికేశవులు నాయుడు మనురాలైన శ్రీమతి చైతన్య వైపు జనసేన పార్టీతో పాటు కూటమి అగ్రనాయకులు మొగ్గుచూపుతున్నారు. శ్రీమతి చైతన్య అభ్యర్థిత్వాన్ని జనసేన, టీడీపీ, బీజేపీ పూర్తిగా బలపరుస్తున్న కారణంగా రెండు, మూడు రోజుల్లో శ్రీమతి చైతన్య పేరును తుడా ఛైర్మన్‌గా అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. గత సార్వత్రిక ఎన్నికల్లో చిత్తూరు శాసనసభకు, చిత్తూరు పార్లమెంట్ స్థానానికి కూటమి అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశాలున్నా... అధినాయకత్వం ఎంపికల్ని కాదనకుండా ఆయా చోట్ల నిలిపిన కూటమి అభ్యర్థుల గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. ఈ విషయాన్ని గుర్తించిన కూటమి నాయకులు శ్రీమతి చైతన్య అభ్యర్థిత్వానికి మద్దతు పలుకుతున్నారు. పైగా ఈమె అదికేశవుల నాయుడు కుటుంబం నుంచి వచ్చిన యువ నాయకురాలు కావడంతో... ఈ పదవిని చైతన్యకు ఇవ్వడం ద్వారా వారి కుటుంబానికి సరైన గౌరవం కల్పించినట్లవుతుందని, ఆ ప్రాంతంలోని సామాజిక సమీకరణాల్ని సైతం తృప్తి పరిచినట్లవుతుందని అన్నారు. శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేశారు.

## జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: ఉదయగిరి, 18 వ నుండి జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం వింజమూరు మండలంలో చెపడుతామని జనసేన పార్టీ వింజమూరు మండల ఉపాధ్యక్షులు ఎస్.కె సుభాని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నాలుగో విడత క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం 18 నుండి 28 వరకు 10 రోజుల పాటు నిర్వహించేందుకు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయించారని తెలిపారు. మూడు నెలల క్రితమే క్రియాశీలక పార్టీ సభ్యుల సభ్యత్వం గడువు ముగిసినప్పటికి ఎన్నికల సమయం కావడంతో పార్టీ శ్రేణులకు గందరగోళం కలిగించకూడదని భావించి మూడు నెలల పాటు వర్తించే రెన్యూవల్ రుసుము పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ తన సొంత నిధులతో చెల్లించారని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు రూ.5లక్షల జీవితభీమా, రూ.50,000 ప్రమాద భీమా లభిస్తుందని ఆయన తెలిపారు. వింజమూరు మండలం పరిధిలోని జనసేన పార్టీ కార్యకర్తలు, జనసేన పార్టీ మద్దతుదారులు, పవన్ కళ్యాణ్ అభిమానులు అందరు కూడా క్రియాశీలక సభ్యత్వం తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## కష్టపడిన వారికి కచ్చితంగా టీడీపీలో తగిన గుర్తింపు ఉంటుంది



**శాలివాహన నాయకుడు ఈమని బాలుతో పల్లా శ్రీనివాస్**

శతఘ్ని న్యూస్: గుంటూరు, టీడీపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ని శుక్రవారం తన కార్యాలయంలో శాలివాహన రాష్ట్ర నాయకుడు ఈమని బాలు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్ష పదవికి అన్ని విధాల అర్హులు పల్లా శ్రీనివాస్ అని మరియు ప్రభుత్వం ప్రగతి పథంలో దూసుకువెళుతున్న వేళ రాజధానిలో శరవేగంగా పనులు జరుగుతున్నాయి అని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే టిడిపి జెండాని గత పదేళ్లుగా మోస్తూ ఉన్న మాలాంటి యువకులకి తగిన న్యాయం చేయాలని పల్లా శ్రీనివాస్ తో వివరించడం జరిగింది. అని ఈమని బాలు విలేకరుల సమావేశంలో తెలియజేసారు. యువ నాయకుడు నారా లోకేష్ మరియు సీఎం చంద్రబాబు నాయుడు ప్రతి సమస్యని పరిష్కరిస్తున్న విధానం చాలా ఆనందదాయకమని అందులోనూ ప్రజలకి మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండటం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. అలాగే టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ కష్టపడిన వారికి కచ్చితంగా ఈ పార్టీలో తగిన గుర్తింపు జరుగుతుందని తొందరలోనే అది నెరవేరుతుందని తెలియజేసారు.

## క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభించిన ముమ్మారెడ్డి ప్రేమ కుమార్

శతఘ్ని న్యూస్: తెలంగాణలో ప్రారంభమైన నూతన మరియు రెన్యువల్ సభ్యత్వం క్రమంలో భాగంగా కెపిహెచ్బి కాలనీ 5వ ఫేస్ లో గల జనసేన పార్టీ ఆఫీస్ నందు నేడు కూకట్పల్లి నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మొట్టమొదటగా తన సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రియాశీలక సభ్యత్వం కార్యకర్తలకు అండగా నిలబడే సత్కార్యం అని, కార్యకర్తకి ప్రమాదవశాత్తు కష్టము వచ్చినప్పుడు వారి కుటుంబాలను జనసేన పార్టీ ద్వారా ఆదుకోవడమే ఈ సభ్యత్వం యొక్క లక్ష్యం అని, జనసేన పార్టీ అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ భావాలను మరియు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే నమోదు కార్యక్రమము జనసేన పార్టీకి మరియు ప్రజలకు ఒక వారధి లాగా ఉంటుందని, ప్రతి కార్యకర్త సభ్యత్వ నమోదు చేయించుకోవాలని, జనసేన నాయకులు, వీర మహిళలు ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.



## కోడుమూరులో క్రియాశీలక సభ్యత్వ నమోదు



శతఘ్ని న్యూస్: కోడుమూరు, జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సూచనల మేరకు ఈనెల 18వ తేది నుంచి ప్రారంభమయ్యే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం గురించి కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త ఆకెపోగు రాంబాబు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో నాలుగు మండలాలు గూడూరు, కోడుమూరు, కర్నూలు రూరల్, సి.బెళగల్ మండలాల్లో క్రియాశీలక సభ్యత్వం వల్ల చేకూరే 5 లక్షల జీవిత భీమా మరియు 50 వేల ప్రమాద భీమా గురించి వివరించి సభ్యత్వ నమోదు పార్టీ మరింత బలోపేతం కోసం కృషి చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## అళహరి సుధాకర్ కు జనసేన నాయకుల వినతి




శతఘ్ని న్యూస్: కావలి, జనసేన పార్టీ ఆఫీస్ లో ఇంచార్జి అళహరి సుధాకర్ ని కలిసిన దగదర్తి మండలం, ధర్మవరం పంచాయితీ, లింగాలపాడు గ్రామ జనసేన నాయకులు, మండల అధ్యక్షుడు వెంకట్ యాదవ్ ఆధ్వర్యములో శుక్రవారం కావలి పార్టీ ఆఫీస్ లో కలిశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వము వచ్చినా లింగాలపాడు గ్రామములో ఇంకా వైసీపీ వాళ్ల అధిపత్యమే నడిస్తుంది అని ఈ రోజుకి అక్కడ మట్టిని యదేచ్ఛగా తవ్వుతున్నారని పదవులలో ఉన్నప్పుడు భయభ్రాంతులకు గురిచేసిన వాళ్లకే ఒక వర్గం టీడీపీ వాళ్లు.. వాళ్లకే కొమ్ముకాస్తున్నారు ఎన్నికల సమయములో టిడిపి కే పనిచేశారని బూటకపు మాటలు చెప్పి వారినే (వైసీపీ) వాళ్లనే ప్రోత్సహిస్తుంటే గ్రామ ప్రజలు ఇంక ఉమ్మడి ప్రభుత్వము వచ్చి ఏమి లాభము అని తెలిపారు. ఈ విషయాలను జనసేనాని ఆంధ్రప్రదేశ్ ఉప-ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లమని ఇది వారి మంత్రివర్గం కిందకే వస్తుంది అని వారు కోరడము జరిగింది. వారు నాకు ఇచ్చిన అర్జీని ముందు కావలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళతానని అదే కాపీని పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళతానని వారికి తెలపడము జరిగిందిని, త్వరలో ఈ సమస్యకి పరిష్కారం వస్తుందని వారికి తెలపడము జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దెల బాలకృష్ణ, శ్రీకాంత్, సాయి, రాజేష్, అజిత్, బ్రహ్మయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 20 జూలై 2024




## ఎంపి కింజరప్పు రామ్మోహన్ నాయుడుకి ఘనస్వాగతం




శతఘ్ని న్యూస్: కేంద్రమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీకాకుళం జిల్లా ఎంపి కింజరపు రామ్మోహన్ నాయుడు మొట్టమొదటి సారిగా ఇచ్ఛాపురం విచ్చేయడంతో స్థానిక ఎమ్మెల్యే బెందాలం అశోక్, ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ దాసరి రాజు ఘనస్వాగతం పలుకుతూ స్వేచ్ఛావతి అమ్మవారి గుడిలో పూజలు నిర్వహించి తదనాంతరం మున్సిపల్ కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టులు కోసం రివ్యూ మీటింగ్ నిర్వహణలో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ జనసేనపార్టీ ఇంచార్జ్ దాసరి రాజు మాట్లాడుతూ ఇచ్ఛాపురం మున్సిపాలిటీ స్థాపించినపుడు వేసిన వాటర్ పైపులు, ట్యాంకులు ఇప్పటికీ అలాగే ఉన్నాయి. అవి శిథిలావస్థకు వచ్చిన ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. మున్సిపల్ కమిషనర్, ఆర్డీఓ లకు రెప్రజెంటేషన్ ఇచ్చినప్పటికీ అప్పటి ప్రభుత్వం హయాంలో నాసిరకం పైపులు వేసి తూతూమంత్రంగా పబ్బం గడిపారు. మన కూటమి ప్రభుత్వ హయాంలో అందరికీ మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలి. ఇచ్ఛాపురంలో గత టీడీపీ ప్రభుత్వం హయాంలో కాలనీలు నిర్మించినప్పటికీ వాళ్ళకి రహదారులు లేవు, సరైన స్ట్రీట్ లైట్స్ లేక ఆడపిల్లలు తిరగలంటే భయభ్రాంతులకు గురి అవుతున్నారు. మున్సిపాలిటీలో శానిటైజేషన్ ప్రక్రియ అసలు జరగడం లేదు దీనిపైన అధికారులు దృష్టి పెట్టాలి ఇచ్ఛాపురం మధ్యలో సుమారు ఒక ఎకరా ప్రదేశంలో ఉన్న మార్కెట్ యార్డుపై దృష్టి పెట్టి దానిని పూర్తిగా తీసివేసి ఆ ప్రదేశంలో 400 గదులు నిర్మించేలా ప్రభుత్వం చొరవ తీసుకుని అభివృద్ధి పరచవచ్చు. పుష్కలంగా వనరులు ఉన్నప్పటికీ ప్రజలు ఉపయోగించుకునే రీతిలో లేవు. ఎమ్మెల్యే గారు మున్సిపాలిటీ పైన దృష్టి పెట్టి అభివృద్ధి పథంలో నడిపిస్తారని మనవి. చెప్పుకుంటూపోతే ఇంకా మున్సిపాలిటీలో చాలా సమస్యలు ఉన్నాయి. విద్యా విషయంలో చూసుకుంటే పురుషోత్తపురం స్కూల్లో 350 విద్యార్థులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయులు లేరు, మోడల్ స్కూల్లో హాస్టల్ ఉన్నప్పటికీ విద్యార్థులు స్నానాలు చేయడానికి వాటర్ సదుపాయాలు లేవు. 2 లేదా 3 రోజులకొకసారి మున్సిపాలిటీ నుండి ట్యాంకులు వెళ్తున్నాయి. నదులు అనుసంధానం చేసి ఇరిగేషన్ వ్యవస్థ ను పతిష్టపరిచి అధికారులు కూడా మున్సిపాలిటీ లో సమస్యలు పరిష్కరించాలని కోరుకుంటున్నాను. మున్సిపాలిటీలో ఇప్పటికీ కొన్ని వార్డులకు సరిగ్గా త్రాగు నీరు అందడంలేదు. ఈ సమావేశంలో స్థానిక సమస్యలపై అధికారుల సమక్షంలో వివరించడం జరిగింది. ఈ రివ్యూ మీటింగ్ లో నన్ను భాగసౌమ్యం చేసినందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే అశోక్ లకు ధన్యవాదములు తెలిపారు.

## పాఠశాలలకు సెలవు...!



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, వర్షాల కారణంగా శనివారం జిల్లాలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కుమార్ తెలిపారు. ఆదివారం యధావిధిగా సెలవు కాబట్టి వర్షాల తీవ్రతను బట్టి సోమవారం కూడా సెలవు ఉంటే ప్రకటిస్తామని ఆయన చెప్పారు.

## నల్లా చిట్టిబాబును పరామర్శించిన మంత్రి సుభాష్, గంధం పల్లంరాజు




శతఘ్ని న్యూస్: అమలాపురం, రాష్ట్ర చిరంజీవి యువత నాయకులు నల్లా చిట్టిబాబు కాలికి ఇటీవల ఆపరేషన్ జరిగింది. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్, తెదేపా నాయకులు గంధం పల్లంరాజు చిట్టిబాబు ఇంటికి వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో వెంట గోకరకొండ సూరిబాబు, గనిశెట్టి శివ ఉన్నారు.

## ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడండి - ఎమ్మెల్యే ఆరణి..



శతఘ్ని న్యూస్: తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికుల వసతులు, సౌకర్యాలను ఎలా ఉన్నాయని పర్యవేక్షించి, అధికారులను అడిగి తెలుసుకుని, ప్రయాణికులతో కాసేపు ముచ్చటించి, తిరుపతికి వచ్చి పోయే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి అవసరమైన వసతులన్నీ కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోరువానలోనూ జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాల నమోదు



శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, కొండపి నియోజకవర్గం, పొన్నలూరు మండలంలో జోరువానలో కూడా గ్రామ గ్రామానికి వెళ్లి జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేస్తున్న నియోజకవర్గ సమన్వయబాద్యులు కనపర్తి మనోజ్ కుమార్, నూతన సభ్యత్వం తీసుకునేవారికి మరియు పునరుద్దరణ సభ్యత్వం చేసుకునేవారికి అవగాహన కల్పిస్తూ, జనసేన సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ఒక పండుగ వాతావరణంలో జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వాలు పొన్నలూరు మండలంలో నమోదు చేయడం జరిగిందని కనపర్తి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు మండలం జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు




శతఘ్ని న్యూస్: కాకినాడ జిల్లా, జగ్గంపేటలో జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగ్గంపేటలోని కృష్ణవేణి థియేటర్ వద్ద నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో రమేష్ జన్మదిన పురస్కరించుకుని భారీ కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమేష్ జన్మదిన పురస్కరించుకుని ఆయనను పలువురు సాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## క్రియాశీలక సభ్యత్వాన్ని తీసుకొని జనసేన పార్టీలో భాగ్యస్వామ్యలు కండి: ప్రమీలా ఓరుగంటి



శతఘ్ని న్యూస్: మర్రిపాడు మండలం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు క్రియాశీలక సభ్యత్వం నాల్గవ విడత కార్యక్రమాన్ని మర్రిపాడు మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటివరకు ఏ రాజకీయ పార్టీ కూడా తమ కార్యకర్తలు, వారి కుటుంబాల గురించి ఆలోచించిన దాఖలాలు లేవని ఐతే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ మాత్రం క్రియాశీలక సభ్యత్వం ఉన్న కార్యకర్తలకు ప్రాణహాని కలిగితే ఐదు లక్షలు, గాయపడితే హాస్పటల్ ఖర్చులకు 50 వేల రూపాయలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గంటా అంజి, చిన్నా జనసేన, స్థానికులు వెంకట రమణ, పద్మ నిర్మల పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 20 జూలై 2024




## జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుసేన్ దృష్టికి గిరిజన సమస్యలు



శతఘ్ని న్యూస్: పాడేరు, జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుసేన్ దృష్టికి జనసేన పార్టీ పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య గిరిజన సమస్యలు తీసుకెళ్లడం జరిగింది. జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమీషన్ సభ్యులు జోటోత్ హుస్సేన్ నాయక్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు తమరికి అల్లూరి జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలన్నింటినిపైన పూర్తిస్థాయిలో అవగాహన ఉండడం, ఇప్పుడు తమరు ఎస్టీ కమిషన్ సభ్యులుగా ఉండడం మా ప్రాంత (ఆంధ్రప్రదేశ్ ) గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం కచ్చితంగా లభిస్తుందనే నమ్మకం ఉందని, అందులోనూ తెలుగురాష్ట్రం తెలంగాణకు చెందిన తెలుగువారు కావడం మరొక కలిసొచ్చే అంశం. 1. జివో నంబర్ 3 పునరుద్దరణకు కృషి చేయండి. గిరిజన ప్రాంతంలో ఉద్యోగాలన్నీ కూడా గిరిజనులకే దక్కాలనే ఉద్దేశంతో కొట్లాడి సాధించుకున్న జివో నంబర్ 3 విషయంలో ఆదివాసీలకు మళ్ళీ పోరాటమే శరణ్యమైంది. జీవో నెంబర్ 3కు చట్ట బద్దత కల్పించకపోవడం వల్ల కొందరు సుప్రీం కోర్టును ఆశ్రయించడంతో అత్యున్నత న్యాయస్థానం జీవో నెంబర్ 3 కొట్టివేసింది. ప్రస్తుతం పాత పద్ధతిలోనే గిరిజన ప్రాంతంలో ఉద్యోగుల భర్తీ కొనసాగుతుంది.. దీని వల్ల ఆదివాసీ బిడ్డలంతా తమ ఉద్యోగాలను నష్టపోతున్నారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి జీవో నెంబర్ 3 అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నాం. జీవో నెంబర్ 3 అమలుకు ముందు జీవో నంబర్ 3 కు ప్రత్యామ్నాయ ఆలోచన చేసి గిరిజనులకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాం. ప్రస్తుతం తమరు ఉన్న తెలంగాణలోను, ఆంధ్రప్రదేశ్ లోనూ కూడా డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడి ఉన్నాయి.. ఈ పోస్టుల భర్తీకి జీవో నంబర్ 3 అమలు చేయకపోతే గిరిజనేతర్లే ఆదివాసీయుల పొందాల్సి ఉద్యోగాలను పొందే అవకాశం ఉంది. అందుకే తమరు దృష్టి సారించి డీఎస్సీ ఉద్యోగుల భర్తీకి కూడా జీవో నంబర్ 3 అమలు అయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి గిరిజనులకు న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాం 2.)గిరిజనుల ఉనికిని దెబ్బతీసే వాటిని చెయ్యద్దు. గిరిజనుల ఉనికిని దెబ్బతీసేలా ప్రభుత్వాల చర్యలు ఉండడం నిజంగా దురదృష్టకరం. గిరిజనుల ఉనికిని దెబ్బతీసి మనల్ని మైనార్టీలను చేయాలని చూస్తున్న ఏ చర్యకైనా తాము వ్యతిరేకమనే భావనను తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. బోయవాల్మీకి, మైనార్టీలను చేయాలని చూస్తున్న ఏ చర్యకైనా తాము వ్యతిరేకమనే భావనను తమరు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి. బోయవాల్మీకి బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో కలిపి ఎస్టీ జాబితాలో కలిపి ఏస్టీలను మైనార్టీలను చేయాలని ఆలోచన గాని, గిరిజనుల మనోభావాలకు వ్యతిరేకంగా ఏ చర్య చేపట్టిన మన గిరిజనుల పక్షాన తమరు నిలిచి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఎస్టీ జాబితాలో బోయ వాల్మీకి, బెంతు ఒరియాలను కలపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. 3.శిశు మరణాలను అరికట్టండి. అల్లూరి సీతారామరాజు జిల్లాలో శిశు మరణాలు అరికట్టడంలో గత ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం పొందింది. 2018 నుంచి నేటి వరకూ 2200 మంది చిన్నారులు మృతి చెందారంటే శిశు మరణాలు ఏ మాదిరిగా ఉందో మనం అర్దం చేసుకోవచ్చు. మూడు నెలలు వరకూ బాగానే ఉండే చిన్నారులు మూడు నెలల వయసు తర్వాత ఒక్కసారిగా ఊపిరి ఆడక విలవిలలాడుతూ తన తల్లి ఒడిలోనే మృతిఒడిలోకి చేరుతున్నారు.. దీనికి కారణం నీటి సమస్య అని గత ప్రభుత్వం ఏదో ప్రకటన చేసి తప్పించుకుంది. ఇదేదో ఒక ఊరికో, మండలానికో పరిమితమైతే అక్కడేదో సమస్య ఉందని భావించేవాళ్లం. కానీ అల్లూరి జిల్లాలో పాడేరు, అరకు నియోజకవర్గాల్లో అన్ని మండలాలు, గ్రామాల్లోనూ తల్లుల కడుపు కోత ఉంది. ఈ సమస్య నివారణకు శాస్త్రీయపద్దతుల్లో అన్వేషిస్తే తప్ప పరిష్కారం లభించదనేది మా నిశ్చితాభిప్రాయం. వైద్యశాస్త్రవేత్తల ద్వారా పరిశోధన చేసి గిరిజన తల్లుల కన్నీళ్లు తుడవాలని కోరుతున్నాం..4.) అల్లూరి జిల్లాను ఆదుకోండి. ప్రజలకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతో గత ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జిల్లాను ఏర్పాటు చేసింది, కానీ అందులో శాస్త్రీయత లోపించడం వల్ల ఇప్పుడు తామంతా ఇబ్బందులు పడుతున్నాం. పూర్తి స్థాయిలో శాశ్వత ప్రాతిపదిక అధికారులు లేకపోవడం, ముఖ్యంగా మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా గత ప్రభుత్వం నిర్లక్షంగా వ్యవహరించింది. తూతూ మంత్రంగా అధికారులను నియామకం చేసిందే గానీ వారికి కూడా సదుపాయాలు కల్పించకపోవడం వల్ల జిల్లాలో స్థిరంగా ఉండే పరిస్థితి లేదు. ముఖ్యంగా నిధుల లేమితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా షెడ్యూల్డ్ నిబంధనల ప్రకారం గిరిజనులకు, గిరిజన సంపదకు భద్రత కల్పించే విషయంలో తమరు దృష్టిసారించాలని, అల్లూరి జిల్లాకు అత్యధిక నిధులు కేటాయింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి అండగా నిలవాల్సిందిగా కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రూరల్ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, పట్టణ అధ్యక్షులు మజ్జి నగేష్, దేవేంద్ర ప్రసాద్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు

## తోట సీతారామయ్య కుటుంబానికి అండగా నిలబడిన జనసేనాని పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు సమన్వయకర్త, వట్టిచెరుకూరు మండలం కొర్నేపాడు గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు తోట సీతారామయ్య గత సంవత్సరం క్రిందట తన బైక్ పై వెళ్లుచుండగా మార్గమధ్యంలో తనను మరొక వాహనదారుడు ఢీ కొట్టడంతో బైక్ పై నుండి రోడ్డు మీద పడటం తోటి తన కాలుకు ఫ్రాక్చర్ అయినది. ఈ ప్రమాదంలో సీతారామయ్య గాయపడటం జరిగినది. నేను గవర్నమెంట్ హాస్పటల్ కి వెళ్లి నా కాలు పరీక్షించుగా బోన్ ఫ్రాక్చర్ అయినదని డాక్టర్లు తెలియజేసారు. వెంటనే నేను ఆపరేషన్ చేయించుకోవడం జరిగినది. మరుసటి రోజు నా పార్టీ నాయకులకు నా పరిస్థితిని తెలియజేసిన వెంటనే నా సభ్యత్వం కార్డు నెంబర్ తో సహా వివరాలను వారికి తెలియజేయగా ఇన్సూరెన్స్ క్లెయిమ్ కొరకు వారు పార్టీకి పంపించడం జరిగింది. ఆ ప్రమాద నిమిత్తం నేడు ప్రత్తిపాడు జనసేన పార్టీ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు ద్వారా నేడు మా స్వగృహమునకు విచ్చేసి నాకు చెక్కును మా కుటుంబ సభ్యుల సమక్షంలో అందించారు. అలాగే గ్రామంలో నేడు నూతన సభ్యత్వాలు చేయడం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సంఘటితంగా కలిసి పార్టీ కార్యకర్తలను క్రియాశీలక సభ్యులుగా గత ఏడాది కంటే భిన్నంగా ఉండేందుకు మీరు కృషి చేయాలని అన్నారు.

గుంటూరు జిల్లా జనసేన పార్టి ప్రధాన కార్యదర్శి ఉప్పు వెంకటరత్తయ్య మాట్లాడుతూ నేడు తోట సీతారామయ్య కుటుంబానికి 40 వేలు రూపాయలు చెక్కును ఇచ్చి అండగా నిలబడి కుటుంబ సభ్యులను ఆదుకున్న మన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

గుంటూరు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్ మాట్లాడుతూ క్రియాశీలక సభ్యులుగా సభ్యత్వం తీసుకున్న ఎంతో మంది కుటుంబ సభ్యులకు గాయపడిన వారికి 50 వేలుగాను, అనుకోకుండా ప్రమాదంలో మరణించిన వారికి 5 లక్షల పాలసీని మనం చెల్లించే నగదుకు మరికొంత తన సొంత నగదును వేసి ఇన్సూరెన్స్ కంపెనీకి మన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు.

గుంటూరు పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు మాట్లాడుతూ అందరూ క్రియాశీలక సభ్యులుగా చేరాలని దీనిపై గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అన్నారు .

ఈ కార్యక్రమంలో జనసేన పార్టి గుంటూరు పట్టణ కార్యదర్శి పావులూరి కోటేశ్వరరావు, వట్టి చెరుకూరు మండల అధ్యక్షులు పత్తి భావన్నారాయణ, మండల ఉపాధ్యక్షులు అకుల సాంబశివరావు, ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి వెంకటేష్, గంగిశెట్టి వెంకట్, అల్లం దశరథరామయ్య, గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ టి.అంకమ్మరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట శివకృష్ణ, గ్రామ ప్రజలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## తణుకుల రవితేజ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం



శతఘ్ని న్యూస్: కైకలూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు తణుకుల రవితేజ ఆధ్వర్యంలో కైకలూరు నియోజకవర్గంలో జనసేన పార్టీలో ప్రారంభమైన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం. ఈ సందర్భంగా కైకలూరు జనసేన పార్టీ నాయకులు తణుకుల రవితేజ మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యకర్తలందరూ ఈ క్రియాశీల సభ్యత్వం నమోదు చేయించుకొని కుటుంబానికి భరోసా కల్పించాలని కోరారు. జనసైనికులు అందరూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఇదే సందర్భంగా జనసేన పార్టీలో ఉంటూ క్రమశిక్షణ దాటి ప్రవర్తించిన వారిని హై కమాండ్ దృష్టికి తీసుకువెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పార్టీకి చెడ్డపేరు తెచ్చిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ నాయకులు బెల్లపుకొండ వెంకన్న బాబు ఎక్కువ సభ్యత్వాలు చేసే వాలంటీర్లకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ప్రకటించారు.


1. ప్రథమ బహుమతి -7777/- రూపాయలు
2. ద్వితీయ బహుమతి -5555/- రూపాయలు
3. తృతీయ బహుమతి -3333/- రూపాయలు అందజేస్తామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 20 జూలై 2024


## ప్రమాద భీమా చెక్కులు పంపిణీ చేసిన బండారు శ్రీనివాస్



శతఘ్ని న్యూస్: కొత్తపేట, ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన ఆలమూరు మండలం సంధిపూడి గ్రామానికి చెందిన గండుబోగుల నారాయణ మూర్తికి రూ.50,000/-లు, అలాగే పెదపళ్ళ గ్రామానికి చెందిన ముగ్గురు కార్యకర్తలకు వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన క్రియాశీలక సభ్యత్వం ద్వారా మెడికల్ ఇన్సూరెన్స్ చెక్కు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నియోజకవర్గ ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్ ద్వారా అందించడం జరిగింది. ముర్కొండ భాస్కరరావుకి రూ.31,777/-లు, మాకిరెడ్డి నాగేంద్ర వరప్రసాద్ కి రూ.20,000/-లు, పెనుమాళ్ళ రాంబాబు కి రూ.15,000/-లు చెక్కులను వారి ఇంటి వద్దకు వెళ్ళి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సూరపురెడ్డి సత్య, సంధిపూడి సర్పంచ్ తోట భవానీ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి తోలేటి సంతోషి ఆంజిబాబు, పెదపళ్ళ గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కూడిపూడి దుర్గప్రసాద్, గారపాటి త్రిమూర్తులు, గారపాటి శ్రీను, పినపళ్ళ సర్పంచ్ సంగీత సుభాష్, సలాది జేపీ, రావులపాలెం మండల అధ్యక్షులు తోట స్వామి, ఆత్రేయపురం మండల ఉపాధ్యక్షులు బండారు బాబి, గుత్తుల నాగేశ్వరరావు, ఎంపిటిసి తమ్మన భాస్కరరావు, నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాకినీడి బాబి తదితర నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు అండగా నిలవాలి: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా, వెల్లేరుపాడు మండలంలో పెద్దవాగు ప్రాజెక్టు తెగి ముంపుకు గురైన గ్రామాలు- కమ్మరిగూడెం, అల్లూరినగరం, మేడేపల్లి, మాధవరం, రామవరం, గుల్లవాయి, ఒంటిబండ పలుగ్రామాలు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్వయంగా బైక్ పై తిరుగుతూ, గ్రామం గ్రామం పరిశీలించారు. ప్రభుత్వ యంత్రాంగంకు ముందుకు కదిలి త్వరితగతిన ఆర్థికనష్టం జరగకుండా, ప్రాణనష్టం జరగకుండా ముంపుకు గురైన గ్రామాలను రక్షణ స్థలాలకు తరలిస్తున్నారు. వారికి అవసరమైన త్రాగునీరు - వసతి - ఆహార అవసరాలను అంచనా అధికారులు వేస్తున్నారు. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఈ పరిస్థితిని పరిశీలిస్తున్నారు. వెంటనే సహాయ సాకారాలు చెయాలని చెప్పారు. ప్రతీ ఒక్క అధికారులు తప్పకుండా ఉండి ఈ పరిస్థితులలో ఎప్పటికప్పుడు ప్రజలకు అభయం ఇస్తూ వారికీ కావాల్సిన సదుపాయాలు సమాకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, పోలీస్ డిపార్ట్మెంట్ ఎస్పి, డిఎస్పి, ఐ.టి.డి.ఏ, మండల అధికారులు, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవి, జనసేన మండల అధ్యక్షులు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులుగా వంగల దాలి నాయుడు



శతఘ్ని న్యూస్: ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా వంగల దాలి నాయుడు మరోమారు ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం విజయనగరంలో జరిగిన ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి రాష్ట్రస్థాయి సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర, జిల్లా స్థాయి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. నూతన కమిటీ నియామకంలో పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడిగా మళ్లీ వంగల దాలి నాయుడును ఎంపిక చేసినట్లు అధ్యక్షులు మరిశర్ల కృష్ణమూర్తి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు జాగారపు ఈశ్వర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి రఘు సత్య సింహా చక్రవర్తి తదితరులు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా గతంలో అధ్యక్షులుగా గతంలో పనిచేసి చక్కని ఫలితాలు సాధించారన్నారు. అందుకే మళ్ళీ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మంగల దాలి నాయుడు మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లాలో చెరువులు, గెడ్డలు తదితర నీటి వనరుల పరిరక్షణకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. అలాగే జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలతో పాటు 15 మండలాల్లో కమిటీలను త్వరలో నియమిస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన్ని పలువురు అభినందించారు.

### క్రియాశీలక సభ్యత్వ (ఉమ్మడి తూర్పు గోదావరి) వాలంటీర్ కోసం సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్

| | | |
|---|---|---|
| Busala Manibabu | 9177430225 | Tuni |
| Satyamsetty SomaRaju (Rajesh) | 9652125210 | Prathipadu |
| Gundra Durga Vara Prasad | 9000273028 | Pitapuram |
| Challa Sasikanth | 8143198700 | Pitapuram |
| Gandi Yarish Kumar | 9848555480 | Kakinada Rural |
| Gollapalli Chandra Sekhar | 9650111768 | Kakinada Rural |
| Koppisetti Rohith | 7659825182 | Peddapuram |
| Pepakayala Raajeev | 9949901060 | Anaparthi |
| Galidevara Thamesh | 9848909039 | Kakinada City |
| Achuluri Vara Prasad | 9989135385 | Kakinada City |
| Guggilapu Vivek | 9885222526 | Kakinada City |
| Palla Chakradhar | 7842305870 | Ramachandrapuram |
| Nandikolla Satya Prakash | 9542547666 | Mummidivaram |
| Palacholla Venu Gopala Krishna | 9618724567 | Amalapuram |
| Sunkara Venkatesh | 9985118532 | Amalapuram |
| Yenumula LakshmanaRao | 9866344089 | Razole |
| Satya sai sivakumar M | 9490504676 | P. Gannavaram |
| Pennamreddy Nagababu | 9242741055 | P. Gannavaram |
| Siva Sankar Varaprasad | 9618033444 | Kothapeta |
| Saladi Prasanna Kumar | 9985169167 | Mandapeta |
| Pindi Suresh | 6586060527 | Rajanagaram |
| Rama Krishna Venta pati | 8688618813 | Rajanagaram |
| Rama Krishna Venta pati | 8688618813 | Rajahmundry City |
| Yellisetti Lokesh Sai Raj | 8309690706 | Rajahmundry Rural |
| Arine Rajesh | 8099170659 | Jaggampeta |
| Dwarapureddy DurgaRao | 8500795699 | Rampachodavaram |

## రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం







శతఘ్ని న్యూస్: రాజమహేంద్రవరం ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రు సన్మాన మహోత్సవ కార్యక్రమం కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్ నందు అతిరథ మహారథుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణకి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన వేదపండితులు. అనంతరం అసోసియేషన్ ప్రెసిడెంట్ వల్లేపల్లి శ్రీను మరియు అసోసియేషన్ సభ్యులు రాజానగరం నియోజకవర్గం నుండి అత్యంత మెజారిటీ తో గెలుపొందిన రైతు బిడ్డ ప్రజా నాయకుడు బత్తుల బలరామకృష్ణని దుశ్శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్.డి.ఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.